# సంక్షేమ హాస్టల్లో కంప్లైంట్ బాక్సులు

**- తాళపు చెవులు కలెక్టర్ వద్దే ఉంటాయి - కంప్లైంట్స్ రాసిన విద్యార్థుల వివరాలు గోప్యంగా ఉంటాయి**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



వరంగల్ బ్యూరో, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం బిసి, ఎస్సి, వెల్ఫేర్ హాస్టల్స్, కెజీబీవి, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ల ప్రిన్సిపల్స్, రిజినర్ కోఆర్డినేటర్స్ తో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలకు ధీటుగా, కార్పొరేట్ పాఠశాల వాతావరణాన్ని కలిగి ఉండేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలపై ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని ఆర్సివో, ప్రిన్సిపల్స్ లను ఆదేశించారు. పిల్లలకు నాణ్యమైన విద్యాతో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. హాస్టల్స్ లో కంప్లయింట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు, ఆహారం అందించుటలో లోపాలు ఉన్నట్లయితే కంప్లయింట్ బాక్స్ లో వివరాలు రాసి వేసేలా విద్యార్థులకు అందుబాటులో కంప్లయింట్ బాక్స్ లు ఉండేలా చూడాలని అన్నారు. ఆ కంప్లయింట్ బాక్స్ తాళం చెవులు తమ వద్దే ఉంటాయని, వాటిని తామే తెరిచే అవకాశం ఉందని, పిల్లల పేర్లు, వారు రాసిన స్లిప్స్ గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేలా చూడాలని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలంటే ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బాలురు బాలికలు ఆశ్రమ పాఠశాలలో చదువుతో పాటు సమాజంలోని స్థితి గతులను పరిగణనలోకి తీసుకుని విద్యార్థులు, టీచర్లు స్నేహ భావంతో మెలిగే వాతావరణాన్ని కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉందని అన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ ను ఏ సమయం లోనైనా, రాత్రి వేళల్లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారుల్లో అలసత్వాన్ని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆర్సివో స్వరూప రాణి, ట్రైబల్ వెల్ఫేర్( డిసివో) పర్వతగిరి అపర్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిబీసీడిఓ పుష్పాలత, డిఎస్సిడిఓ భాగ్యలక్ష్మి, వర్ధన్నపేట సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, సంబంధిత




# ఇంజనీరింగ్ వెల్డింగ్ షాపును ప్రారంభించిన ఝాన్సీ రెడ్డి

రాయపర్తి, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సైఫ్ అలీ ఇంజనీరింగ్ వెల్డింగ్ షాప్ ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సిరాజేందర్ రెడ్డి చేతుల మీదుగా షాప్ ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవాలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, మచ్చ నిలయ, ఉల్లెంగుల యాదగిరి, ఎండి అఫ్రోజ్, ఎండి మహముద్, ఎండి ఉస్మాన్, గజవెల్లి శేఖర్, గూగులోతు యాకుబ్, కోతి కళ్యాణ్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ డీటెయిల్స్ తనిఖీ

**- ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**







వరంగల్ బ్యూరో, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి రైతు రుణమాఫీ డీటెయిల్స్ తనిఖీ చేయుటకు శుక్రవారం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మామునూరు బ్రాంచ్ సందర్శించారు. బ్యాంకులో ఎంతమందికి రుణమాఫీ, రెన్యువల్ చేశారు. ఇంకా ఎంతమందికి రెన్యువల్ చేయవలసి ఉందన్న విషయమై ఆరా తీశారు. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న రైతులు, ఆధార్ నంబర్ తప్పు సరి చేయుట, ఆ పేరు, ఆధార్ లో ఉన్న పేరు ఒక విధంగా లేకపోవడం వలన రుణమాఫీ కానీ రైతుల వివరాలు బ్రాంచ్ మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కొరకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి, కుటుంబ సభ్యుల వివరాలు అందజేయగలరని తెలియజేశారు. పట్టాదారు పాస్ పుస్తకం నంబర్లు, తప్పు పేరు, రైతు పేరు, ఆధార్ నెంబర్ లో ఉన్న పేరు మిస్ మ్యాచ్ అవ్వడం మొదలగునవి బ్యాంక్ మేనేజర్ సరి చేస్తారని తెలిపారు. అక్కడికి వచ్చిన రుణమాఫీ, రెన్యువల్ చేసుకున్న రైతులతో మాట్లాడారు. పంట రుణం పొందిన డబ్బులతో ఏవిధంగా రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ అయిన రైతులు మళ్లీ పంట రుణము పొంది, ఆ డబ్బులు ఎరువులకు, పురుగుమందుల కొనుగోలుకి ఉపయోగిస్తున్నట్లు కలెక్టర్ కి రైతులు వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా కోపరేటివ్ అధికారి ఎం. సంగీత, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్. రాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింగం, వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, బ్యాంక్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం

**- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన మామిడాల ప్రశాంత్ హైదరాబాద్ లో కండక్టర్ గా పనిచేస్తూ, జీవనం సాగిస్తున్నారు. గత కొద్ది నెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రశాంత్ ఓ వైపు వైద్య ఖర్చులకు, మరోవైపు కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం సమాచారం తెలుసుకున్న మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధితున్ని కలిసి ఆస్పత్రిలో పరామర్శించారు. అనంతరం 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. డాక్టర్లతో మాట్లాడి ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి తాను ఉన్నానని భరోసా కల్పించారు. వారి వెంట ఫౌండేషన్ సభ్యులు లెకుల మహేందర్ రెడ్డి, రవీందర్, బాధితుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి**



చెన్నారావుపేట, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రానికి చెందిన ఇళ్ళందుల కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తమ వంతు సహాయంగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. వారి వెంట ఎస్సీసెల్ అధ్యక్షులు నర్మేట సాంబయ్య, సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, సీనియర్ నాయకులు సాధు నర్సింగరావు, పసునూరి యాకుబ్, మాజీ యూత్ అధ్యక్షులు బారపాక నవీన్, యూత్ సభ్యులు, ఆకులపల్లి సుదర్శన్, మందుల సాగర్, కన్న మధు, జంగిలి రమేష్, జంగిలి సతీష్, బొమ్మ కంటి సాగర్, సింగిరెడ్డి అనిల్, అందే ప్రవీణ్, జంగిలి దిలీప్, జంగిలి పవన్, అందే రాజేష్, అందే లింగమూర్తి, జిల్లా రాజు, సాదు రవి తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావుని కలిసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ





హనుమకొండ, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావుని తన నివాసం వద్ద శుక్రవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సి వర్గీకరణ తీర్పు, తదితర అంశాలపై చర్చించుకున్నారు. వారి వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**



వర్ధన్నపేట, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గడ్డం వెంకటయ్య మృతి చెందారు.శుక్రవారం సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా వెంకటయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 4 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ రాజేంద్రప్రసాద్, స్వామి, బ్రహ్మాచారి, మల్లేష్, బచ్చన్న, చంద్రమోగిలి, ఉదేష్, కారొబార్ తదితరులు ఉన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గవచ్చు

**జాతీయ మీడియాలో కథనాలు**



న్యూఢిల్లీ,ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): వచ్చే నెల 1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.50.. వాణిజ్య సిలిండర్ల ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుందని నేషనల్ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది, జూలైలో రూ.30 తగ్గింది. గతేడాది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్ని ఇంటికి తీసుకెళ్లవచ్చు.గ్యాస్ సిలిండర్ రేట్లతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమాచారం. పెట్రోల్ లీటర్పై రూ.6, డీజిల్ లీటర్పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎంపీ కడియం కావ్య



వరంగల్ బ్యూరో, ఆగస్టు 30,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ లోక్ సభ ఎంపి కడియం కావ్య శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిని కలెక్టర్ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి విచ్చేసిన ఎంపి కడియం కావ్యని కలెక్టర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జిల్లాలోని పలు అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు తీరుపై చర్చించారు. జిల్లాలో అభివృద్ధి పనులలో భాగంగా వరంగల్ ఎయిర్ పోర్ట్, ఆర్కియాలజీ సర్వే తదితర అంశాలపై చర్చించారు.

